మార్గిళాలు తెప్పించుకొనుడు
ధరలు తగ్గింపబడినవి
ఉచ్ఛల నాటకం ౫ అణాలు
గయోపాఖ్యానం ౪ ,,
శ్రీ. కవులవంచిక ౧రూపాయి
నిజాంరాష్ట్రపరిపాలనం ౪ ,,
ఇంకా ఉన్నవి. వివరాలకు
గోలకొండపత్రికకు వ్రాయండి.

గోలకొండపత్రిక

హై. దుప్పు పండుగలు అన్ని గ్రంధము ప్రతి విద్యావంతుడు చదువవలెను. అందు అపూర్వ సిద్ధాంతములును విజ్ఞానప్రద విషయాలును కలవు.
పుటలు ౩౦౦ పైగా పటాలుగల వెల ౧ రూ॥ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను నిజజ్యేష్ఠశు॥ ౧౦ (౨౦-౭-౧౩౫౧ఫ.) సోమవారము ● సంచిక ౬

చైనావద్ద జపాను సేనలు అధికముగా చేర్చబడుట

ఖార్కోవు రంగంలో జర్మనుల ఎదురుదాడుల అపజయము

ఈ సోమవారముదినమునుండి అంతకు ముందువరకు [illegible] యుద్ధవార్తలు ఇక్కడ విమర్శించబడుచున్నవి—

బర్మా

[illegible]

చైనా

[illegible]

ఇండియా

[illegible]

ఆస్ట్రేలియా

[illegible]

ఈస్ట్ ఇండీస్ దీవులు

[illegible]

సింగపూరు

[illegible]

జపానులో ఐకమత్యము

[illegible]

రష్యా

[illegible]

ఆఫ్రికా ప్రాంతము

[illegible]

బ్రిటిషు ప్రాంతము

[illegible]

మడగాస్కరులో బ్రిటిషువిజయము

[illegible]

మార్షలిక్ వ్యవహారము

[illegible]

అమెరికా

[illegible]

౯వ ఆంధ్రమహాసభ అధ్యక్షుని ఉపన్యాసము

(౯వ ఆంధ్రమహాసభ ధర్మవరములో ప్రారంభమయ్యెను. మహాసభాధ్యక్షులగు శ్రీమాదిరాజు రామకోటీశ్వరరావుగారు తమ ఉపన్యాసమును చదివిరి.

గమనిక. సోమవారము దినానికి ముందుగ [illegible] ఉపన్యాసాలు పంపించుటకు ఆహ్వానసంఘమువారికి [illegible] గురువారమునాడు ఆహ్వానసంఘాధ్యక్షుని యుపన్యాసము చేరెను. నేడు ఆదివారం సాయంత్రము వరకు ఎదురుచూచితిమి. అధ్యక్షులయుపన్యాసము అందకపోయెను. అందుచేత మచిలీపట్టణములో ఇంగ్లీషునుండి తర్జుమా అయిన ఏ.పి. వార్తను తెలుగులో తర్జుమాచేసి యిచ్చుచున్నాము. ఇంతకన్న మించి ఏమియు ఇవ్వజాలనందులకు పాఠకులు క్షమించగలరు. గో-ప-సం)

అధ్యక్షులైన రామకోటీశ్వరరావుగారు [illegible]

[illegible]

యుద్ధము — రైల్వేఉద్యోగుల సమస్యలు

యం. యస్. యం. రైల్వే ఉద్యోగుల సభలో అధ్యక్షోపన్యాసము

ఈ మేనెల ౧౭ తేదీ యం-యస్-యం. రైల్వే ఉద్యోగుల మహాసభయొక్క గుంతకల్ శాఖవారి సంవార్షిక సమావేశమునకు హైదరాబాదు రైల్వే ఉద్యోగులయూనియనుయొక్క అధ్యక్షులగు శ్రీ మేడ్ యం- భకుల్లాఖాన్ గారు అధ్యక్షతవహించిరి- వారుచేసినఅధ్యక్షోపన్యాసమందు మొదట ఇప్పటి యుద్ధమునకు మూలకారణము సామ్రాజ్యతృష్ణయు, సామ్రాజ్యమునకారమునని చెప్పి అంతనను రష్యాయుద్ధములో చేరిన తర్వాత యుద్ధమును గురించి భారతదేశములోని రష్యా-అభిమానుల మనస్సులుమారినవనిరి- ఈయుద్ధములో రష్యా పైజనచేసియున్న జాతులకు విజయముకలిగినచో యుద్ధానంతరము రష్యాయొక్క బలము వృద్ధిచెందగలదనియు అందుకల్లరష్యాలో ఏర్పడియున్న వ్యవస్థయొక్క ప్రభావముఇతరదేశములపై పడగలదని నారలునమ్ముచు బ్రిటిషువారియుద్ధ ప్రయత్నములకుతోడ్పడుచున్నారని-

తర్వాతవారు కార్మికులనుగురించి చెప్పినవిషయములలో ముఖ్యభాగములు క్రిందనొసగబడుచున్నవి:—

హిందూదేశ కార్మికులు- యుద్ధము

అనంతమగు దారిద్ర్యముకుబాధపడుచుండుటచే హిందూదేశకార్మికులు సహజముగా తమదుఃఖనివారకమగు యీయుద్ధముకసైనను తోడ్పడలేమనిరి- అఖిలభారత కార్మిక సంఘసమితి యీవిషయమున కార్మికులశక్తి బుజామార్గమును చూపలేకపోయినను, భిన్నభిన్న కార్మికసంఘములుమాత్రము యుద్ధసహాయమున కొంతవరకు పనిచేయుచున్నారు-కాని ప్రభుత్వముకాని వారి యధికారవర్గముకాని తాముచేయుచున్న కృషిని మాత్రమున్న సానుభూతిని, విశాలమగు ఐక్యభావ దృష్టితో పరిశీలింపనందుచే కార్మికులు సహాయము చేయుటకు- అధికారులు కార్మికుల సహాయకమును కోరేను- అనుకష్టములనుగూడ ద్రోసిపుచ్చుచున్నారు- ప్రత్యేకకర్మాగారాధికారులు కార్మికుల లక్ష్యములకు నెరవేర్చియు, మితిమీరినకృషిని చేయించియు నమితలాభములను పొందుచున్నారు- మరియు కార్మిక సంఘానుష్ఠానములపై నిష్ఫలమైన కఠినమగు నిబంధనలు, నిషేధములు వారి-స్వదేశరక్షణను మాటనదికారవర్గము సాధ్యమైనంత కార్మికులను కుపాయములతో కొల్పుట, కొట్టుట, కార్మికసంఘనాయకులను చెరబెట్టుట మున్నగుకృత్యములు చేయుచున్నారు- దేశరక్షణశాసనములు కార్మికుల పట్లన అమలుజరుపబడినయెడల యిట్టివి జరుగుచున్నవి

కార్మికస్వాతంత్ర్యములకు భంగము కలుగకుండుటకు కార్మికసంఘసమితి ప్రభుత్వముతో యిదివరకే ఒప్పందము చేసియున్నను యుద్ధానంతరము కూడ కార్మికసంఘసమితి కార్మిక సమస్యలయందు దానిని తరువాత ప్రభుత్వము కాబట్టి యీకార్మికసంఘసమితి దేశమునాక్రమించుచున్న నిర్బంధ పరిపాలనావిధానముల నెదుర్కొనుటకు నెంటనే జాతీయ సమ్మతిని పొందవలెను. దేశ కార్మికబలమును స్థాపించవలయును.

సంస్థానములయందు కార్మిక వర్గము

బ్రిటిషుహిందూస్థానమునందలి ధనికవర్గము వారికన్నను సంస్థానములయందు కర్మాగార నిర్మాణముల కువినియోగపరచుచున్నది. దీనికి ముఖ్యముగా మూడుకారణములున్నవి- మొదటిది, అల్పవేతనములకు కార్మికులుదొరకుట- రెండవది కార్మికశాసనములు లేకపోవుట- మూడవది ప్రభుత్వమున ప్రజాప్రాతినిధ్యము లేకపోవుట- కావున పెట్టుబడిదారులు స్వదేశసంస్థానములు కార్మికులనుదోచుకొని యనంతమగు లాభములను పొందుటకు ధనికులకు పరిపూర్ణస్థలము అయియున్నది- ధనవంతులకు గలనదృష్టిచే స్వలాభపరాయణత్వమున హిందూదేశప్రభుత్వ మీయుద్దేశ్యమునరికట్టుటకు కొంత యత్నించినను కార్మికరక్షణమునకుతగినంతకట్టుదిట్టములు చేయలేదు

కాని యీకాలమున ప్రభుత్వసాంవత్సరిక కార్మిక మంత్రివర్గసభ్యుల దేశములకు సంస్థాన ప్రతినిధులు సాక్ష్యమిచ్చుటచే సంస్థానములకు కార్మికసమస్య అయాంద భయకరములగుచున్నది- అయినప్పటికిని నేటివరకు హైదరాబాదు రెండుతప్ప మిగిలినసంస్థానములయందింతవరకు కార్మిక వర్గ మహాసభపరిస్థితులను లోతైనది- హైదరాబాదు సంస్థానములయందైనను కాపరివిధానము తక్కువమార్గమున నే మొదలయినది-

కేవలసామాన్య కార్మికసంఘములు విద్రోహకారణములుగను, వాటి నాయకులను దుష్టాత్ములుగను ఎంచిని రాజకీయముగ వారినణగద్రొక్కు మన్నట్ల సంస్థానములను చేయుచున్నవి- గృహనిర్మాణమును స్వాస్థ్యసంబంధములగునమ్మకమ ప్రభుత్వరాజ్యాంగముగ నెంచి కఠినములను కాపాడువిద్ధములుగమార్గమును నాటి నణగద్రొక్కుమన్న సంస్థానములను చేయు చేస్తున్నవి- స్వదేశీయులుగు కార్మిక సంఘాలసహాయమునసరియైన కార్మికులనునిర్బంధవిధానములతోచుకొనుచున్న సంస్థానములనుగూడ చేసుమిరాడుచూపగలను-

కార్మికసంస్థానస్థాపకులకు కళాశాల

స్వదేశసంస్థానములయందలి కార్మికపరిస్థితి యెంతో వారనుమనకోరియుండునని వన్నమిరదుగనన్నది- నాయకుల్పోపాయమున స్వచ్ఛవాదర్శములను సంఘీభావమునుపరిరక్షణము మా ర్గమును- ఎట్టిమాటలకములున్నను, సంఘప్రాముఖ్యమునకుప్రయత్నముజరుగుచుండవలెను- సంఘస్థైర్యమునకు కార్మికప్రవాహముండవలెను కార్మికసంస్థాపకులనువ్యాప్తమొనరించు స్థాపకులను సంపాదించుటకుకులభసాధ్యమైనదియు, బ్రిటిషుహిందూస్థానము నకైతమువరికిచ్చుట్టదియునగు నొకవిధానము కావుననుమనకున్నది- దాని ప్రయోజకత్వమును బట్టియాచరణమునకు దెచ్చుటకు నేను దానిసఖిలభారతకార్మికసంఘసమితికి బంపెదను- ఈసమితియా జమాన్యముక్రింద తగుదర్శకత్వమున కార్మికసంఘకర్మాచరణమును తెలుపుకళ్యాణవిధానమును స్థాపింపవలయునని నా యభిప్రాయము- సంస్థానములనుండి యీవిధిప్రదేశములనుండియు తగినవిద్యాపాటవములుకలవారిని రప్పించవలయును- ప్రబోధమునుగియగనే వారు తమతమ ప్రదేశములకు వెళ్లి కార్మికసంఘస్థాపనము చేసివారి కార్యాచరణములను నెరవేర్పవచ్చును-

సంస్థానప్రభువులు సంస్థానేతరులువచ్చి తమ ప్రజలను తేజస్వులనుగ జేయుటకు సహింపరు కావున నేను సంస్థానములనుగూర్చి ముఖ్యముగ చెప్పితిని సంస్థానికులకీకర్తవ్యప్రబోధమువలన నీయాటంకము తొలగిపోవును-

ఇదియావిధానముయొక్క స్థూలభావము- దీని యాచరణము చాలయావశ్యకమైనదిగ నేభావించుచున్నాను

రైల్వేకార్మికులు- యుద్ధము

రైల్వేబోర్డువారుముఖ్యముగ యుద్ధసమయ పరిస్థితులలో రైల్వేకార్మికుల వాంఛితములను తీర్చుటయందు అపాయకరమైనంత యలసతను బూనియున్నారు. మూడుసాధనములచే కావలసినయుద్ధముకసూడ రైల్వేకార్మికులుదోచుకొనబడు టయుండకనుసాగలేము- సేవర్పు మైనర్సులోని యీ జాతిపెనుగుట సాధారణజ్వరమునకు రు ౧౨- [illegible] ముండగా పరిమితాదాయమును గూర్చి సకర్వముగ ప్రకటించుకొనుచున్న స్టేటురైల్వేలో కార్మికునిప్రారంభవేతనము రూ. ౧౧అయియున్నది. మరియునకొరైల్వేలో బి ఏ పట్టభద్రుడగుపారి చేస్తుండిగుమాస్తాకు నెలకు రు ౧౦ మనవేతనము నిచ్చుచున్నారు- ఇంకనుకర్మాగారాధికారులను నిరైల్వేలో కొందరుమూన్యమిక ప్రాజ్ఞులగు కార్మికులకు వేతనాభివృద్ధిత్రైమాసికముగ నొక రూపాయనిచ్చుచు కాలుచేయుచున్న సామ్రాజ్య సేవయందలి యథార్థయోగ్యము పరిగ్రహించబడినచో రైల్వేకార్మికుడు యుద్ధనిర్వహణమునకెంతనులాభకరముగ తనశక్తినంతయు వినియోగించగలడని నానమ్మకము- అతడునడుము బిగించుటకు సిద్ధముగానున్నాడు: కానియింతయాసక్తి యున్నను సంతమనో నార్థ్యమున్నను ఆ బిగింపుకొక హద్దున్నది-అహద్దుమీరినచో ప్రయోజకత్వము తగ్గును-

రైల్వే కార్మికుల సంఘ బలము

హిందూదేశపు రైల్వేకార్మికులకు సంఘబలమునకుకొదువయు-కార్మిక సంఘ సభ్యులసంఖ్య చాలతక్కువగనున్నది- సంఘబలము తృప్తికరముగ లేదు-సస్థానములనుగూర్చి హిందూదేశపురైల్వే కార్మికులయందు దేశప్రాధాన్యముగ సంఘీభావమును నెలకొల్పుటకు ఘనతరమను సాటు పడవలయును- దేశపర్యటనముచేయుటకొక ప్రత్యేకోద్యోగి నియమింపబడవలయును-ఇట్లు చేసినచో రైల్వేకార్మికులప్రాతినిధ్యబలమును పదనూటరెట్లు కయార్థికముగగూడబలపడగలదని నానమ్మకము!

ప్రభుత్వము ఉదాసీనభావముమూని కార్మికులకు బాధ్యతగలయుద్ధపరికరనిర్మాణ సమాలోచనలలో తనయభిప్రాయములను ద్రోసిపుచ్చుటకువీలులేకుండ యిఖిలభారత కార్మికసంఘసమితిని దేశమునకీవలకనో.. [illegible] అన్నిరైల్వే కార్మికసంఘములను ఫెడరేషనుసేయుచుఅఖిలభారత కార్మికసంఘసమితితో సైక్యమునుచెందునట్లు ఒనర్చి ప్రోత్సాహము మొసగగలయునని నేనువాంఛించుచున్నాను-

మీ ప్రస్తుత సమస్యలు

మీ సూత్రములను నేను గ్రహించితిని-అవన్నియు న్యాయములుగను సహేతుకములుగనున్నవి- మీ కోర్కెలనుదయార్ద్రభావముతో పరిశీలించి పరిష్కరించక రైల్వేయొక్క నకారముండే వాటిని పరిష్కరించుమొనర్చవలసినదని మీ యధికారులను వేడుచున్నాను-

మీరుమీకార్యములను తీక్ష్ణబుద్ధితో నెంచి యుద్ధనసాధింపవలెనన్న శ్యాగమూర్తులను, నిర్వాకప్రాజ్ఞులనుగు కొంతమంది పనివారిని మీరుపడయవలయును, వారుఫలప్రాప్తియగువరకు తరకువిసుపుజెందకుండ పాటుపడువారైయుండవలయును-అట్టివారిని పోషించుటకు వారికష్టసుఖములయందు వారికి కావలసిన సహాయమిచ్చుటకు మీరు సంఘముసిద్ధపడియుండవలెను-నాయొక్క మనఃపూర్వక కోరికయిదియే. మీ నాయకులను మీరు మీసంస్థను సబలముగ జేసికొనుడు, దా[illegible] శక్తివంతముగ జేయుడు.

మైసూరుమహారాజుగారి ద్వితీయ వివాహము

ఇండియన్ సోషల్ రిఫార్మర్ పత్రిక ఆక్షేపణ

"ఇండియన్ సోషల్ రిఫార్మర్" అను పత్రిక యొక్క ఒక సంపాదకీయములో ఇట్లువిమర్శ చేయబడినది.

ఇటీవల స్వర్గస్థులైన మైసూరు మహారాజా గారి రెండవ వివాహమును గురించి మాకు కలిగినభావమును సంతాపము, ఖేదముఅని వర్ణించిన,అది ఎంతమాత్రము అతిశయోక్తి వర్ణన కాదు. మేము మొదట ఆ వార్తను పత్రికలలో చూచినపుడు, మా కన్నులను మేమునమ్మలేకపోతిమి. అదియొక జాగ్రత్త లేనిసబ్ ఎడిటర్ యొక్క తప్పుఅని మేమనుకొంటిమి,మహారాజాగారు సింహాసనమునధిష్ఠించినపుడు వివాహితులేనా,లేక మాకు పరిగ్నానము లేదా? అనియు తోచినది. మొదటిభార్య జీవించియుండగానే మహారాజా గారు రెండవ భార్యను వరించుట యెట్లు సంభవించినది? ఎన్ని మార్గములున్నవో అన్నిటిని యత్నించిచూచితిమి. ఒకసాధారణపురుషుడిట్లు చేసినచో నలుగురును చీవాట్లు పెట్టియుండురు. విద్యావంతులైన భారతీయులు ఇద్దరు భార్యలనుంచుకొనుటను [illegible] పత్రిక ఇంతకాలమువరకును వగచుచున్నది. అపద్ధతిని [illegible] నిందించుచున్నాము. మహిళామహాసభయందు చేయబడినది. అట్టి వివాహములను చెల్లకుండచేయుటకు లేదా కనీసము మొదటిభార్య అభ్యర్థనపై అట్టి వివాహము చెల్లకుండ అధికారమిచ్చునట్లు చేయుటకైనను ఉపయోగించగలదను శాసనము ప్రవేశపెట్టబడినది. బహుభార్యలనుంచుకొనుపద్ధతియెడ ప్రజలకు గల తీవ్రమైన ఆక్షేపణ హిందూవివాహములను గురించి విచారణచేయుటకు అధికృతమైనరావుగారి సమితిలో [illegible] బడినది. ఇటీవల బరోడా రాజ్యము ఈ దురాచారమును నిషేధించగా బరోడా మహారాజా గారు దానికి అనుమతినిచ్చిరి.

మైసూరు ఇంతవరకు అత్యంత ప్రగతిశీల సంస్థానముగా ఉండుటకు శ్రీ [illegible] కారణము. స్త్రీల స్వాతంత్ర్యమును [illegible] పోషించుటకు ఇతరులకంటె ముందుగ ప్రయత్నించియుండుటయు యాదృచ్ఛికము కాదు. స్త్రీలకు బహుభార్యత్వపద్ధతికంటె ఎక్కువ అవమానకరమైనదిమరొకటిలేదు. మహారాజాగారు ఇప్పటికి ౩౦ సంవత్సరముల యౌవనము కలిగియున్నారు. మహారాజాగారు వారి వ్యక్తిగతమైన సొంతముగా [illegible] యుండిరి. మైసూరు అత్యంత ప్రగతిశీల భారతీయసంస్థానమని [illegible] మహారాజాగారి గొప్పపరిపాలనపద్ధతి [illegible] ఎక్కువగా కారణము. భారతీయసంస్థానములను చాలకాలముగా నిందించిన మహాశయులుకూడ [illegible] మైసూరు వివాహములో చేరదని చెప్పి మైసూరును వానిపూర్వప్రశస్త్ర ప్రభువును మెచ్చుకొనిరి.

ఈగొప్ప సంప్రదాయమును మైసూరు [illegible] అని భారతీయ సంస్కర్తలందరును [illegible] యుండిరి. అందువలనవారలు యువకమహారాజు సింహాసనమధిష్ఠించి మాకిపుడు తమతండ్రిగారిమార్గమునే అనుసరించగలనని వాగ్దానము చేసినపుడు చాల సంతోషించిరి. కాబట్టివారిరెండవవివాహము భారతీయజీవనమందు అభివృద్ధిపథా మహాయులకు గండికొట్టి, తద్విపరీతులకు ప్రోత్సాహమొసగినది. ఒక సంస్థానమునేలు రాజు తన కాలములో ఏ లేని భారతీయుల స్థానము పొందుఅభివృద్ధినిరమనుటకు ఆధారము లేదనియు, అందువల్లనే రాజులను శాసననిర్మాణాధికారముగల ప్రజాప్రతినిధిసభకు బాధ్యతగుప్రభుత్వమునకులోబడునట్లు చేసినగాని సంస్థానముల ఉద్ధరణమనియు అనువారలమాటలకిది బలము కలుగచేయును.

ఈసందర్భమున మేముకొన్నియేండ్లక్రింద మరొకసంస్థానమునందుజరిగిన ఇట్టిదేయగు మరొకసంఘటనను జ్ఞాపకముచేసెదము. అప్పుడు దివానుగ నుండిన సర్ నారాయణ చందావర్కర్ గారు ఇందూరు సంస్థానముయొక్క ఒకపూర్వమహారాజుయొక్క ద్వితీయవివాహమునకు అంగీకారమును నిరాకరించెను. ఇండియా ప్రభుత్వమువారు సమ్మతించరైరి. మహారాజాగారు తమనిశ్చయమునుతగ్గించక [illegible] సర్ నారాయణ్ గారుఅవివాహానికిపోక [illegible] వెళ్లిపోయిరి. ఇప్పటి మైసూరుదివాను [illegible] మైసూరు మహారాజా గారి వివాహమునకు పోయియుండినట్లు చెప్పుచున్నారు.

శత్రువుతో పోరాడుటకు అవకాశము

బ్రిటనుఇవ్వలేదని ఆజాదుగారనుట

ఉత్తరకలకత్తా కాంగ్రెసు సంఘమువారిచ్చే రచిన ప్రజారక్షక స్వచ్ఛందసేవకదళముల సమావేశము మొన్న శనివారము జరిగినది. ఈసభలో మౌలానాఆజాదు గారు ఉపన్యసించిరి.

"అన్నివిధములైనత్యాగములను చేయుటకును, ఆయుధములను ధరించి శత్రువులతోపోరాడుటకును మనదేశీయులందరుసిద్ధముగానే యున్నారు. కాని బ్రిటిషుప్రభుత్వమువారు మనకుఅవకాశములు కల్పించలేదు. మనదేశీయులకు కల్పించబడలేదు. మనదేశీయులకు గల గొప్పశక్తులన్నిటిని తొలగించుటకుపూనుకొనవలెను. ఇట్లుచేయదలచినందున జాతీయులందరును ప్రమాణముచేసియున్నారు. కనుక వారాప్రమాణముప్రకారము పనిచేయుచుండవలెను." అని ఆజాదుగారు చెప్పిరి.

కలకత్తాయొక్క భాగములోను దక్షిణభాగమునందు ఆజాదుకాంగ్రెసుస్వచ్ఛందసేవకుల సమావేశములుజరిగెను. ఈరెండుసమావేశములలో మాకూడ మౌలానాఆజాదుగారుపన్యసించిరి.

"స్వచ్ఛంద సేవకులెన్నడుగాని పిరికితనమును చూపగూడదు. నీతిబాహ్యమైనపనులను చేయగూడదు. త్యాగము సేవయునిరెండును వారలకు ప్రధానాశయములుగానుండవలెను." అని ఆజాదుగారనిరి.

భారతదేశమును బ్రిటిషువారు వదలవలెను

గాంధిమహాత్ముని సూచన

గాంధిమహాత్ముడీ మధ్యహరిజన్ పత్రికలో బ్రిటిషువారు భారతదేశముయొక్కయేగాక ఇంగ్లాండుయొక్కయు,సకలమానవులయొక్కయు క్షేమముకొరకై భారతదేశమును వదలవలెను అని ఒక వ్యాసములో వ్రాసియుండెను గదా. "భారతదేశమును వదలిపెట్టుడు" అను నినాదమును భారతదేశమందంతటను కాంగ్రెసువారలు లేవదీయవలెనని గాంధిమహాత్ముని కోరికగా కనిపించుచున్నది.

ఇట్లుచేయుటలో అంతరార్థమును గాంధి మహాత్ముడు ఇటీవలవర్ధాలో తనతోమాట్లాడియుండినకొందరు కాంగ్రెసువారికి వివరించియుండెనని తెలియుచున్నది. అయినను ఈ క్రొత్తప్రారంభము ఇటీవలఅలహాబాదులో అఖిలభారతకాంగ్రెసుపరిషత్తువారు ఆమోదించిన తీర్మానమునకువిరుద్ధము కాదుకదా అనుఅంశమును ఇంకనుఆలోచించవలసియున్నది. మౌలానా ఆజాదుగారు ఇంతలో వర్ధాకు రానున్నారట. వారువచ్చినపుడుకాంగ్రెసుతీర్మానముయొక్క అర్థమును ప్రామాణికముగ చెప్పగలరనితెలియుచున్నారు.

... ...

ఈ ౧౭ వతేదిన నాగపూరురాష్ట్రీయ కాంగ్రెసుసమితి సమావేశమై బ్రిటిషుప్రభుత్వము భారతదేశమునుండి లేచిపోవలెనను నాగపూర్ వ్యాసములోనిసూచనను బలపరచుకొనుటకును గాంధిమహాత్ముడు మొదలుపెట్టిన ఏ ప్రారంభములో గాని తాము సహాయముగనుండగలమని తెలుపుటకును నిశ్చయముచేసినది. మాతృదేశముకొరకై ఎటువంటిత్యాగమునైనను చేయుటకై సిద్ధముగ నుండవలెనని కాంగ్రెసువారలను ఎప్పుడుగాని పిలువవచ్చునని నాగపూరులో పలువురు కాంగ్రెసువారలు అనుకొనుచున్నారు.

తెలుగు హరిజన్ పత్రిక

రాయచూరు అనుపత్రికయొక్క సంపాదకుడగు కె. నరసయ్యగారు తెలుగులో హరిజన్ పత్రికయొక్క మొదటిసంచికనుతిరుపతిలో మే ౧౭వతేదిన ప్రకటించినారు. వారు తెలుగులో హరిజన్ పత్రికను ప్రచురించుటకు గాంధిమహాత్ముని అనుజ్ఞనుసంపాదించినారు. శ్రీ ఆరుగుమిల్లి పాంశబరావుగారు దానిసంపాదకులు మొదటి సంచికప్రతులు ప్రత్యేకముగ ఆహూతులైనకొందరికి రాయచూరు పత్రిక కార్యాలయమునందు పంచిపెట్టబడినవి.

బ్రిటనులో క్రొత్తఆహార నిర్బంధములు

బ్రిటనులో నాలోపుజామునకుమొదటినుండి హోటళ్లలోభోజనము ఐదుషిల్లింగులకంటె ఎక్కువయుండరాదు. ఏహోటలులోగాని 3 పాదులకంటె ఎక్కువపెట్టరాదు. ఈరీతిగ బ్రిటిషు ప్రభుత్వము ఆహారశాఖనుండిశాసించినారు.

గ్రామాలకు గాంధిమహాత్ముని ప్రణాళిక

మీరాబెహనుగారిద్దరికోలాకలక్రింద వర్ధానుండి ఒరిస్సారాష్ట్రప్రభావపట్టణమునకు కటకమునకువేంచేసెను. అమెఅక్కడ స్వరాజ్యాశ్రమమందు కాంగ్రెసుసేవకులతో నిర్మాణకార్యక్రమమును గురించియు, గ్రామములమప ఆధారములనమ్ము కొనవలసిన అవసరముతేకుండచేయుటకు గాంధిమహాత్ముడుచేసిన సూచనలనుగురించియు చర్చచేసినది. ఆరాష్ట్రములో అమెఅప్పుడే బాలసోరుజిల్లాఅంతటనుతిరిగి చూచినది. ఇపుడు ఇంకను అనేకములైన ఇతరస్థలములనుచూడదలచియున్నది.

ప్రపంచ శాంతికి యజ్ఞము

బొంబాయినగరమునకుఅక్కర్నెత్తుగా లోకాస్సమస్తాస్సుఖినోభవంతు అనేమాట జ్ఞాపకంవచ్చింది.విశాలప్రపంచంపైచర్చోఅంతప్రేమపోటను దించుకొనవచ్చింది. దానికి అంతేక్కడగా లేకుంటాలేదు! ప్రపంచశాంతినిదేవునుప్రసన్నునైప్రసాదించేదానికి బొంబాయినివాసులు భవసావ్డీలో జగద్గురుశ్రీశంకరాచారిలవారి అధ్వర్యములో ఒకబృహద్యజ్ఞమును ౧౨౦ భాగలకసప్తాహపారాయణములను ప్రారంభించినారు. లోకాస్సమస్తాస్సుఖినోభవంతు (హరిజనులశప్పు!)

జి. రఘునాథ్ మల్

బ్యాంకర్


అబిడ్ రోడు హైదరాబాదు దక్కను.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచిలు:—

మొజ్జంజాహి సికింద్రాబాదు.

వరంగల్ [illegible]



స్థాపితము 1921

ఫోన్ నెం. 3292

[illegible] దారి చూపును

పెద్దలకు పిల్లలకు ప్రత్యేకముగా నూతనపద్ధతులతో తయారు చేయబడిన వస్త్రములు దొరకును

"పతంగేబ్రదర్సు" వేరుచూడండి.

ఏజంట్లకుమంచికమీషన్ ఇవ్వబడును. వివరములకు

ఇతరస్థలాల శాఖలు	}	పతంగే బ్రదర్సు
సికింద్రాబాదు		ప్రధానకార్యాలయము ఫిల్లీకర్వానిరోడ్డు
వరంగల్లు		శాఖ:— సాలారుజంగు బిల్డింగుమరియు
ఔరంగాబాదు		సుల్తానుబజారు. హైదరాబాదు-దక్కను.

అఖిలభారతకాంగ్రెసువందును, యితరప్రదర్శనములందును అనేకములైన బంగారు మెండిపతకములు,(100 ఆరోగ్యశాస్త్రములు పొందినది. సంవత్సరముల జయము)

డాః వాషర్ గోపాల్ వైద్య

సార్సపరిల్లా

[illegible] ఇదిమంచి యిది మంచి రక్తశుద్ధి ప్రాశనమని నిరూపించినారు. ఇది రక్తశుద్ధి కలయుటచేతగా వృద్ధిపరచును, శరీరముపైనుండునట్టి మచ్చలను పోగొట్టును. చెడురక్తమువలన కల్గుబలహీనత, బద్ధకము, కండ్లమబ్బు, కొట్టులు [illegible] వాటిలోను, వాతమునందును బాగుగా పనిచేయును. [illegible] 1-4-0 పోస్టుఖర్చు [illegible]


ఏజంటు. యం. డి. దత్తాత్రేయ అండ్ కో;

[illegible] బజారు, [illegible], హైదరాబాదు, [illegible]

సామాన్యబుద్ధికి బోధపడునట్టిది

[illegible] శక్తివంతముగా మందపలెను....ప్రతి మనుష్యుడును ....తన జీవితమును ....తన కుటుంబమును ....తన ధనమును ....తన వృత్తిని ....తన గృహమును ....తన [illegible] భూమిని రక్షించుకొని తీరవలెను.

ఇప్పుడే ఆపనిచేయుడు! మీకు మీరు ఆలోచించుకొని మిమ్ములను రక్షించుకొనుటకు మీకు సహాయము చేసుకొనుడు



గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర అధిక జ్యేష్ఠ శు॥ ౧౦ సోమవారము

మనకు దొరికే పంచాయతీలు

పూర్వకాలములోని పంచాయతీపద్ధతినిగురించి చాలాసంగ్రహముగానే తెలిపియున్నాము. పంచాయతీచరిత్రను వ్రాయవలెనంటే ఒక గొప్ప గ్రంథమే అవసరమగును. అది వంథ ఎముకానందున స్థూలముగా దాని స్వరూపమును తెలిపాము మరొక విషయమునుగురించి తెలిపి ఇక ఇప్పటి ఇచ్చుటనుగురించి చర్చింతము. విజయనగర సామ్రాజ్యకాలములో ఆంధ్రదేశమందు గ్రామసంఘాలు పంచాయతీ సభలుగా ఏర్పడి, ధనోద్భవ వివాదములను న్యాయస్థానవివాదములను పరిష్కరించుటేకాక వారే గ్రామమందు పోలీసువారు చేయవలసిన పనికూడా చేయుచుండిరి. గ్రామములోని - పన్నిద్దరాయగాండ్రు వివిధకులాలకు చేరినవారైనను గ్రామ సభలలో వారుసమానముగా వర్తించుకొనుచుండిరి. వారిసభను ధర్మాసనం అని పిలుచుచుండిరి. వారు దేవాలయములలో కాని రచ్చకట్టలపైనకాని, తుమ్మ చెట్ల క్రిందకాని కూర్చొని తీర్పులుచేయుచుండిరి. ప్రతిసంవత్సరమూ క్రొత్తఎన్నికలు జరిగేవి. ఊరిలో తప్పెటతో దండోరా వేసి ఎన్నికలనుగూర్చి అందరికి తెలుపుచుండిరి.

రాజకేసరి వర్మ రాజాధిరాజ అను వారి రాజ్యకాలములో తమిళ దేశమందు ఒకడు వేటకుపోయి పొరపాటున ఒకమనిషినిచంపెను. అప్పుడు ఒకకూర్చుగ్రామ సభవారు ఆకేసును విచారించి నేరము ఉద్దేశపూర్వకంగా కాలేదని నిర్ణయించి పాపపరిహారార్థము నిందితుని దేవాలయానికి దీపదానముచేయుటకై శాసించిరి. ఈకాలములో ఇంగ్లీషు న్యాయములోను నేరములలో ఉద్దేశమునకే ప్రాధాన్యతనిత్తురు.

ఇప్పుడు బ్రిటిషిండియాలోను కొన్ని దేశీసంస్థానాలలోను పంచాయతీ సభలు పనిచేయుచున్నవి. కొన్ని రాష్ట్రములలో కొన్ని చిల్లరన్యాయస్థానకేసులను పంచాయతీల కప్పజెప్పినారు. చాల ప్రాంతాలలో పంచాయతీసభలు బాగానేపని చేయుచున్నవి. పంచాయతీలసంఖ్య తెలియవచ్చినంతవరకు ఈ విధముగా ఉన్నది.

ఆయోధ్య ఆగ్రావరగణాలలో పంచాయతీ సభలు ౪౦౦౦
పంజాబులో ౧౧౦౦
నాగపూరు రాష్ట్రములో ౮౬౧
బొంబాయి రాష్ట్రములో ౨౬౦
మైసూరు సంస్థానములో ౧౧౦౦౦

ఇవి ౧[illegible]నాటి లెక్కప్రకారమున్నవి. ఇతర ప్రాంతాలవి సరిగా తెలియరాలేదు. కాశ్మీరులో కొన్ని వేల పంచాయతీసభలున్నవి. కొచ్చిన్ లోను కొన్నివందలు కలవు. కొచ్చిన్ సంస్థానములో పంచాయతీల పరిశీలనకై ఒక ప్రత్యేక రిజిస్ట్రారు ఏర్పాటైయున్నాడు. అన్నిటికన్న మైసూరులోని పంచాయతీల సంఖ్య ఎక్కువ [illegible] అభిబాగా బోవునట్టి మనపంచాయతీలెట్టివో తెలుసుకొందము.

రాజ్యాంగ సంస్కరణలను ఏర్పాటు చేయుటకు ముందుప్రభుత్వానికి సలహా యిచ్చుటకు "అయ్యంగార్ కమిటీ" ఏర్పడియుండినదందరికినీ తెలియును. ఆ కమిటీవారు ౧౦౦౦ జనసంఖ్యగల గ్రామాలకన్నింటికిని పంచాయతీలుండవలెననిన్ని ఎన్నికలపద్ధతి చదువురానికుల కల్లోలాలలోనుండు పల్లెటూరివారికి సరిపడదనిన్ని తహసీల్దారుగారు గ్రామజనుల పిలిచివారిలోనుండి కొందరిపేరులు వ్రాసికొని అందులోనుండి వారికి పసందైన సగముమందిని పంచాయతీ సభా సభ్యులుగా నియామకముచేయుదురనిన్ని సిఫారసుచేసిరి ఇక అధికారిపసందైన ఇట్టి పంచాయతీసభ కధికారాలు సంఖ్యలో కొద్దిపాటివికావు. అవితొమ్మిది. అవేవనగా (౧) గ్రామము బావులనుచూచుకొనుట ౨. గ్రామంలో రోడ్లనువేసుకొనుట (ఇవివేరే శాఖవారుచేస్తే వారి సెలవు పొందవలసియుండును), ౩. మురికి కాలువలను కట్టించుట. మురికిదుర్వాసన అపరిశుభ్రత లేకుండా చూచుకొనుట (౪) సత్రాలవంటివి, బంజర్లు, గాయిరానులు, చెరువులుఉంటే వాటిని విచారించుకొనుట (౫) వెలుతురు (౬) సంతలు (౭) శ్మశానాలను విచారించుకొనుట (౮) చెట్లను నాటించుట (౯) ప్రజలఆరోగ్యాదులు పెంపొందించే ఇట్టివింకేమైనా ఉంటేఅవిన్ని చూచుకొనుట, ఈపంచాయతీసభలలో చేరినవని అయ్యంగారి కమిటీ వారనిర్ణయించిరి.

ఈ పట్టిక ఎంతహాస్యాస్పదముగా ఉండవలెనో అంతహాస్యాస్పదంగా కనబడుచున్నది. పూర్వమొక గ్రామాధికారియిట్లన్నాడట.

ఇస్తినిపొరసానికటె యీపురిబాపల
జందెమేసుకో
నిస్తి,కుకుండని స్తి,తినసిస్తిని, బూమిలో
బిచ్చమెత్తుకో
నిస్తి, పరుండని స్తి, మనసిస్తి, ఇదేయ
మనిత్యమంట, యే
మిస్తినొ యిస్తినంచు వచియించును
(నాతడు) చంద్రశేఖరా

అదేవాలకంగానే ఉంది అయ్యంగారి కమిటీ వారిధర్మభిక్ష. చూచినారా మేము ౯ అధికారాలు ఇచ్చినామంటారు. ఏ టి వి? శ్మశానాల పై పీరజాహాలివలె తనఖీచేయుట, మురికికాలువలను కట్టించుట, గ్రామములో ఎవరున్నా వీధులలోకాని వీధిమూలలోగాని మలమూత్రవిసర్జనం చేయకుండా కాపలికాయుట, చెట్లనునాటి నీరుపోసి పెంచుకొంట్యూయుండుట, ఇత్యాదయః!

అయితే ప్రభుత్వమువారు దయదలచి శ్మశానాలవద్దకూడా మతకలహాలు కలుగునను భయముతో ఆ క్రమ పంచాయతీలకులేకుండా తీసివేసినారు! సంతలు గింతలుజరిగితే ముసాఫీర్లపై పన్ను వేసేది కూడా ఇట్టికగవులకే కారణమగునను భీతాహముచేత దాన్నికూడా తీసివేసినారు. కమిటీవారు ఒకపంచాయితీ [illegible] కాని ప్రత్యేకముగా [illegible] తాలూక్దారు పంపనిచేస్తారు? వీటిని తమ దారాలలోచూచుకొంటారులేఅని ప్రభుత్వమువారు నిర్ణయించినారు. ఇవన్నీ యిట్లుండగా ప్రభుత్వమువారు మరొక మస్తును అందుచేర్చినారు. పంచాయతీదారులలో సరాసరిగా సగంసగం హిందూ ముసల్మానులుండవలెను. అని శాసించినారు. మరియు ౨౫౦౦ నుండి ౫౦౦౦ వరకు జనసంఖ్యగల గ్రామాలకే పంచాయతీలువర్తించనున్నారు. అనగా ప్రభుత్వమువారి అంచనా ప్రకారమే ౨౦౦౦౦ గ్రామాలలో ఏ ౧౦౦౦ గ్రామాలకో యీ పంచాయతీ శాసనము వర్తించును. మైసూరులో ౧౧౦౦౦ పంచాయితీలున్నవి. మనకు ౧౦౦౦ మాత్రమే! ప్రతిగ్రామానికి ఒకపంచాయితీ ఉండవలసియుండెను. పంచాయతీలకు మన ప్రభుత్వంవారిచ్చినఅధికారాలేమీ లేవనియే చెప్పవలెను. మరియిందులోను సరాసరి సగంసగం మతతత్వంవర్తించుట బాగాకనబడుటలేదు. ముసల్మానుల "చారిత్రక ప్రాముఖ్యత" ఉండుగాక. కాని ఏమీన్నీ హక్కులులేని పంచాయతీలలో ఈమత వైషమ్యాలను అడుగడుగునకు జ్ఞాపకముచేయుటయేల? పంచాయతీనియమములు ఏమిన్నీ తృప్తికరముగాలేవు. వాటిని పూర్తిగామార్చివేయవలెను. లేకున్న అవున్నను ఒకటే, లేకున్నను ఒకటే.

యుద్ధమును గురించిన యథార్థ విషయములు

(Talking Points)

బ్రిటిషుసేనలింకా పోరాటములలో పోరాడినవి- ఆఫ్రికాలో ఈసేనచే రెండు పెద్ద ఇటాలియనుసేనలు నాశనము చేయబడినవి- మూడుఇటాలియను జర్మను యుద్ధనౌకలు [illegible] ముంచబడినవి- [illegible] మీద ౪౦౦౦౦౦నుండి ౫౦౦౦౦౦ సేనలు [illegible]-ఒక సంవత్సరములో బ్రిటను [illegible] బాంబులు [illegible] ఉపయోగింపబడినవి.

బ్రిటిషుసామ్రాజ్య [illegible] బ్రిటిషు [illegible] అసంఖ్య [illegible] అనుభవించియున్నది.

... ...

[illegible] జపాను సేనలగమనమును బ్రిటిషు సేనలు [illegible] సింగపూరు [illegible] బ్రిటిషువారి [illegible] సింగపూరును వదలిపెట్టకుండ బ్రిటిషు సేనలు ఎందుకుపోరాడినవి అని [illegible] మేజర్ జనరల్ సర్ [illegible] సమాధానము ఒకఉపన్యాసములో [illegible] జపాను సేనలతో సింగపూరులో [illegible] ఆ సేనలు [illegible] రంగములో [illegible]- అట్లుపోకుండ చేయుటకే బ్రిటిషు సేనలు సింగపూరులో జపాను సేనల్ని ప్రతిఘటించినవి- సింగపూరువద్ద బ్రిటిషు వారికి పెద్దనౌకాదళమేమీ గానిలేకుండపోయినది- [illegible] జపానువారలు సింగపూరుపై దండయాత్రచేసియుండెడివారు [illegible] తెలిపినారు.

శ్రీప్రతాపరుద్ర ఆంధ్రభాషానిలయము [illegible] [illegible] గ్రంథాలయ సభ్యుల [illegible] గ్రంథాలయ కార్యకర్త [illegible] కార్యవర్గముండెను. ఈసం-వాదాయం [illegible] గ్రంథాలయాభివృద్ధి [illegible] శ్రీ-పి-రామా [illegible] గారు [illegible] శ్రీ-టి-రాఘవాచార్యులు గారు [illegible] గ్రంథాలయమునుంచి [illegible] ఈసం. గ్రంథాలయాభివృద్ధికార్యదర్శి [illegible] శ్రీ-పి-రామ [illegible] గారు, శ్రీ [illegible] గ్రంథాలయము శ్రీ-కే-రాంరెడ్డిగారికి వారిశ్రద్ధకై గ్రంథాలయము కృతజ్ఞతలు తెల్పుచున్నది.

తొమ్మిదవ ఆంధ్ర మహిళా మహాసభ.

శ్రీమతి రంగమ్మ ఓబలరెడ్డిగారి (అధ్యక్షురాలు) ఉపన్యాసము.

వరంగల్లుజిల్లాలోని ధర్మవరంలో నిజాంరాష్ట్ర తొమ్మిదవ మహిళామహాసభ [illegible] ప్రారంభమైనది. దానికిఅధ్యక్షతవహించి శ్రీమతిరంగమ్మరెడ్డిగారు ఇచ్చిన ఉపన్యాసములోని ముఖ్యభాగములు ఈదిగువ ప్రకటించబడినవి.—

మన సమస్యలు అనంతముగఉన్నవి. మనము భారతదేశమందలి ఇతర రాష్ట్రాలకన్న చాల వెనుకబడియున్నాము. మఱియు మనసమస్యలు కొన్ని బ్రిటిషిండియా సమస్యలతో భిన్నించియున్నవి- మనలోపనిచేయువారు చాల తక్కువ. మనస్త్రీలలో ఘోషాపద్ధతి విశేషముగా ఉండుటచేతను మరియు విద్యావ్యాప్తి పురుషులలోనే సరిగాలేక చాలహీనస్థితిలో యున్నందునను స్త్రీలలో నూటికి ఇద్దరేఇద్దరు విద్యవచ్చినవారున్నందునను మనరాష్ట్రములో బహిరంగసభలు నిరాటంకముగ చేసుకొను సౌలభ్యములు తక్కువగాయున్నందునను, మనముచేయవలసిన కార్యములుచాల యున్నవనియు అవిఅనుకొన్నంత వేగముగ సులభముగ పరిష్కరముకాజాలనివై యున్నవనియు అభిప్రాయపడుచున్నాను. ఈకారణాలచేత మన రాష్ట్రములో స్త్రీజనోద్ధరణకై ఎంతటి మహా ప్రయత్నములు చేయవలసియున్నదో గమనింపగలరు-

మనమహిళామహాసభ ఆదినుండియు నేటివరకు పురుషులమహాసభతోపాటు లంకె వేసుకొనియున్నది. కొన్ని మాసములక్రిందట మనలోకొందరు ముఖ్యులైనవారు ఇకముందుమహిళా మహాసభను పురుషులమహాసభనుండి విడదీసి వేరుగనడిపింపవలెనని అభిప్రాయపడిరి- దానిలోని సాధకబాధకములను మీరందరునుఆలోచించి నిర్ణయింపవలెను- పురుషుల అనుబంధసభయగుటచేత ఈమహాసభకు ప్రత్యేకనియమావళి లేకపోయెను. ఈసంవత్సరము నియమావళిని సిద్ధముచేసి యున్నాము. ఈసభలో మీరందరు దానినిఆమోదించగలరని నమ్ముచున్నాను- ప్రచారార్థము ద్రవ్యము దొరుకుట దుర్లభమయ్యెను కొద్దిపాటిపైకానికిన్ని పురుషమహాసభను ప్రాధేయపడవలసివచ్చెను- మనము ఎల్లప్పటికిన్నీ ప్రతివిషయానికి పురుషులపై ఆధారపడియుండుట లోపముతో కూడినదైయుండును మనముకూడ మనకాళ్ళపైననేనిలబడి మనకువిశిష్టములైన మనసమస్యలను పరిష్కరించుకొనవలసియుండును. కావున ఇచ్చటచేరిన ప్రతినిధులందరును ఈసమస్యనుగురించి బాగాఆలోచించి మహిళామహాసభను వేరుపరచి నడిపించుట బాగుండునాలేదాయనువిషయమునునిర్ణయింతురని కోరుచున్నాను.

స్త్రీజనోద్యమము వృద్ధికిరావలెననిన ఉత్తమాటలతో అదిసాధ్యము కాదు- పదిమందిమో హైదరాబాదునగరములోకూర్చొని పనిచేసిన ఏమియు ఫలింపదు- జిల్లాలలోను తాలూకాలలోనుపట్టీలలోనువిరివిగావిదుషీమణులును, విద్యావతులును దేశసేవికలును ముందుకు రావలయును- వారుపట్టుదలతో పనిచేయవలెను- నిర్మాణకార్యక్రమము సిద్ధముచేయవలయును. విరివిగాతాలూకాలలోను నగరాలలోను ప్రాథమిక పాఠశాలలను స్థాపించవలెను- అందుమాతృభాషలోవిద్యచెప్పించవలెను- అటుపై కొన్నిస్త్రీల మాధ్యమిక పాఠశాలలేర్పాటుచేసి, అందుబాలికలకు కుట్టుపని, సంగీతము, నృత్యము, చిత్రలేఖనము, పాకశాస్త్రము, శిశుసంరక్షణవిధానము ఇతరస్త్రీలకు సంబంధించిన గృహపరిశ్రమలనుముఖ్యముగ నేర్పించవలెను- బాలికలకుప్రత్యేకము పౌరతత్వము(Civics) నేర్పించవలెను- ఈప్రకారముకార్యరూపముగ కృషిచేయవలెను- మనరాష్ట్రములో రాజకీయములలోపనిచేయువారికి ఏమైనఆటంకములుండునేమో కాని సాంఘికములోను విద్యావిషయములోను ఆర్థికములోను సేవచేయువారికేయాటంకములుండవు- ఉద్యోగులకుటుంబములలోనిస్త్రీలు ఈసమస్యలలో బాగుగ పాల్గొనవచ్చును. మరియు ఈమహిళాసభకూడ విశేషముగావిద్యాసాంఘికసేవలనేచేయుచున్నది- బ్రిటిషిండియాలో వైస్రాయిబహద్దరుగారి పత్నిమొదలుకొని జిల్లాకలెక్టర్ల భార్యలవరకును తుదకుతహసీల్దార్ల భార్యలవరకును, విద్యావైజ్ఞానిక సాంఘికసమస్యలలో శ్రద్ధతోసేవచేయుచున్నారు- ఆదేప్రకారము ఇచ్చటకూడ మన ఘ. వ శ్రీ బిరారుయువరాణిగారును శ్రీప్రిన్సెస్‌నీలోఫర్ రాణిగారును స్త్రీసంఘమునకు మంచిసహాయమును చేయుచున్నారు- కావున ఇంకెవ్వరును జంకవలసినపనిలేదు. మనరా[illegible] లుసాధారణముగ గోషాలలో యుందురు. బహుశా వారు తమభర్తలవలె అధికారమందు భాగస్థులమనుకొందురో ఏమో? భర్తయుద్యోగమునకును తమసేవకును ఏమియుసంబంధములేదు: తమసేవ భర్తయుద్యోగమును బాధించనేరదు. అధికారులభార్యలు సంఘసేవకై ముందునకు వచ్చినచో స్త్రీజనోద్యమము తొందరగ వృద్ధికివచ్చును. ఇంతదూరముచెప్పుట ఏలననగా గతసంవత్సరము కొన్నిప్రాంతాలలో మహిళామహాసభా ప్రచారార్థము వెళ్లినప్పుడు అచ్చటి ఉద్యోగులభార్యలు ఉద్యమములోచేరి సహాయపడుటకు జంకుచువచ్చిరి. స్త్రీలు ప్రత్యేకముగ చేయవలసినపనులు చాలాగలవు. స్త్రీలలోవ్యాపించిన మూఢవిశ్వాసాలను తొలగించవలెను. వారిలోని బాల్యవివాహాది దురభ్యాసాలనురూపుమాపవలెను. విద్య స్త్రీలకక్కరలేదను మూఢవిశ్వాసము ఇంకను ఈరాష్ట్రమందు విరివిగ వ్యాపించియున్నది.

మనరాష్ట్రముకన్నను చాలాచిన్నవైన తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాలనుచూచిన ఆసంస్థానస్త్రీలు ఎంతటిధన్యురాండ్రోకదాయని ఆనందమగుచున్నది. మొత్తము ఇండియాలోని స్త్రీపురుషులలో విద్యావ్యాప్తి నూటికి 14 వరకే. కాని తిరువాన్కూరులో స్త్రీలలోమాత్రమే 1941 జనాభాప్రకారము నూటికి 30 మందిస్త్రీలు చదువువచ్చినవారున్నారు- మరి కొచ్చిన్ సంస్థానములో 1941 జనాభా ప్రకారము స్త్రీలలో నూటికి 40 మంది చదువువచ్చినవారున్నారు. ఇక మనహైదరాబాదు రాష్ట్రములో నూటికి ఇద్దరేఇద్దరు విద్యనేర్చినస్త్రీలున్నారు. ఆచిన్న సోదరసంస్థానాలను చూచినతర్వాత మన మెంతటి మూర్ఖస్థితిలోనున్నామో ఊహించుకొనవచ్చును. దీనికేమికారణము, మొట్టమొదటిది మనము మనపురుషులు స్త్రీవిద్యయందు శ్రద్ధవహించకపోవుటయైయున్నది. మన ప్రభుత్వమువారుకూడ స్త్రీవిద్యపై సరియగు శ్రద్ధవహించుటలేదని స్పష్టము- బాలికలబళ్ళు చాలతక్కువ. అందులోను ఉర్దూరాని బాలికలబళ్ళు మరీతక్కువ. మరి ఎవ్వరైన మాతృభాషలలోచెప్పుచు ఉన్నత

నవమ ఆంధ్రమహిళా మహాసభ

పాఠశాలలను స్థాపించినవో వాటిలో. ఉర్దూనిర్బంధముగ చెప్పించుచున్నారా లేదా అని ప్రభుత్వమువారు విచారింతురు. ఉర్దూనిర్బంధముగ చెప్పించకుండిన ఆపాఠశాలలకు సహాయముచేయరు. ఇటీవల మిడిల్ తరగతివరకు ఉర్దూను నిర్బంధము చేయుమని విద్యామంత్రి నవాబ్ మెహదియార్‌జంగ్‌గారన్నారు. అయితే అటుపై తరగతులలోనివారిమాట ఏమి? ఉర్దూరానివారు తటాలున నాల్గవఫారములో ఉర్దూలోపాఠము లెట్లుచదువగలరు? కావున ఉర్దూను ఐచ్ఛికముగాచేయవలెనని ప్రభుత్వమువారిని కోరవలెను.

తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానములను ఒకసారిచూచివచ్చిన అక్కడ స్త్రీస్వాతంత్ర్యము, వారినిర్భయత, వారియానందము మనకు చాల యాశ్చర్యమును కలిగించగలదు- అక్కడ స్త్రీలలో గోషా అన్నమాటలేదు. అక్కడ స్త్రీలను పురుషులు గౌరవింతురు. స్త్రీలనుఎత్తుకొనిపోవుట, అవమానపరచుట వారియెడ హీనముగప్రవర్తించుట అనుముచ్చట్లు అక్కడకలలోనివార్తలు, ఏప్రాంతములో స్త్రీలయెడ పురుషులుఅమర్యాదగావర్తింతురో ఆప్రాంతము ఇంకను అటవికస్థితిలోను జంతుదశలోను ఉన్నదని చెప్పవలసివచ్చును. ఏప్రాంతమందు స్త్రీలకు అవమర్యాద అపచారము జరుగుచు భయోత్పాతముండునో ఆస్త్రీలువిధిలేక ఆయుధములను ధరించవలసివచ్చును. కేవలము ధరించుటే కాదు వానిని ఆత్మరక్షణకై వినియోగించుటకు బాగుగ నేర్చియుండవలెను. ప్రతిగ్రామముకూడ స్వయంపోషకముగా నుండునట్లుచేయవలెను. గ్రామములో వసూలైన లోకల్‌ఫండు ద్రవ్యములో విశేషభాగము గ్రామాభివృద్ధికొరకు ఈక్రిందివిధముగానైన ఉపయోగించుట మంచిది. స్త్రీవిద్యకొరకును, మనుష్యుల, పశువుల ఆరోగ్యముకొరకును, పరిశుభ్రతకొరకును, గృహపరిశ్రమలకొరకును వ్యయముచేసినయెడల స్త్రీలు తమ పురుషులకుగూడ తోడ్పడి సత్వరాభివృద్ధి చెందగలరని నమ్ముతాను.

యుద్ధమువలన హైదరాబాదునవాబులకు కష్టమేర్పడింది- పెట్రోలుదొరకుటలేదు. అందుచేతఅధికారులు సైకిల్, బండీలను ఆశ్రయించుచున్నారు- కొందరువాటినిగూడానమ్మకుండా తమకాళ్లనేనమ్ముకొన్నారు- సర్ అక్బర్ యార్జంగ్ బహద్దరుగారు తమయింటినుండి శాసనసభకు కాలినడకతో వెళ్లుచున్నారు- మరియు సర్ మెహదీనవాజ్‌జంగ్ బహద్దరుగారు బంజారగుట్టనుండి సర్కారీబస్సులో ఎక్కుడు...కార్యాలయమునకు వెళ్లుచున్నారు- ఇదిమంచి శుభశకునము.

బ్రాహ్మణ పిల్లవాడు

20 రోజులనుండి తప్పిపోయినాడు వయస్సు 12 సంవత్సరములు- పేరు సత్యనారాయణ- ఛాయ కొంచెము యెరుపు- సరిగా మాట్లాడలేడు- కొంచెము పిచ్చికలదు- యీపిల్లవాడు నాకుమారుడు- జాడ తెలియచేసినవారికి కృతజ్ఞుడను.

దల్లా సాంబశివరావు
218 రైల్వేక్వార్టర్సు, చిలకలగూడ
సికిందరాబాదు (దక్కన్)

స్థానిక వార్తలు

కఖుపత్రిక ఇదివరలో ప్రభుత్వమువారిచే ఆపివేయబడియుండెను. మరలఅపత్రికను నడిపించుటకై ప్రభుత్వమువారియొద్ద దానిసంపాదకుడు ప్రయత్నముచేయుచున్నారు, నవాబ్ బహద్దరుయార్జంగు బహద్దరుగారిద్వారా హి-హై-న- నిజాంప్రభువుగారికి విజ్ఞాపనసమర్పించుకొన్నారు- దానిపైన, బహద్దరుయార్జంగుగారిద్వారా హి-హై-న-వారు జవాబిచ్చినారని తెలియుచున్నది- అందుపై ౧౫ తేదినాడు కఖుసంపాదకుడు హి-హై-న-నిజాంగారికి మరొక దరఖాస్తు వ్రాసుకొన్నారు, తాను శ్రీవారిఆజ్ఞకు బద్ధుడుగానుండును యని తాను తప్పుచేయక ప్రభుత్వాక్షేపణలకు గురికాకుండా మెలకువతో పత్రికను నడుపుకొనగలనని యీమనవిచేసుకొన్నారు- అందుపై హి-హై-న-వారు కొన్ని ముఖ్యనిబంధనలతో కఖుపత్రికను వెలువిచ్చె ఆలోచనచేయగలరని యీ ఒకస్థానికపత్రికలో వ్రాసియున్నారు-

... ...

౨౦ తేదికర్యాల రాష్ట్రములో రాంపల్లెలో అగ్గిపెట్టెలను ఒకఅణాకంటే ఎక్కువధరకు అమ్మగూడదని హైదరాబాదు ప్రభుత్వమువారు శాసించియున్నారు-

... ...

హైదరాబాదుఆయుర్వేద వైద్యశాలయందు ఖుర్దాదుమాసములో ౭౦౦౫ మందికి మందులివ్వబడెను- వీరుకాక పాతరోగులు ౧౩౬౩౯ మందికూడా ఈ వెలలో మందులుతీసుకొన్నారు, ఈవిధముగా మొత్తము ౧౯౬౪౪ మందికిమందులివ్వబడెను

... ...

చీనాదేశమునుండికొందరు చీనీముస్లిం నాయకులుహిందూస్థానమునకు వచ్చియున్నారు వారిలో ఉస్మాన్ వూ అనువారుముఖ్యులు- వీరు ఆజాద్ గాంధి మున్నగువారిని దర్శించినారు ఇప్పుడుహైదరాబాదు సంస్థానానికివచ్చినారు- ౨౦ మేనాడువారువచ్చిరి ఒకవారందినాలుండుదురు. సర్ సాలార్జంగు బహద్దరుగారితో సరోజినీనాయుడుగారితో మాట్లాడిరి- తాముహిందూస్థానములోని ముసల్మానులనుకలిసి వారిరీతిగతులు కనుగొనుటకు ఇతరులనుకూడా కలియుటకువచ్చితామని ఒకపత్రికాప్రతినిధితో చెప్పిరి- వారుమసీదులలోను పన్యసించిరి- అందుకొరకు ఇచ్చటిముసల్మానుల సహాయముకోర్చి తమదేశమునకు తెలుపుదుమని చెప్పిరి- చీనాలోని ౫ కోట్లముసల్మానులు జపానుకువ్యతిరేకముగా ... పోరాడుచున్నారని చెప్పిరి-

... ...

౨౧-౫-౪౨ నాడు రామనాథాయుర్వేదనిలయము పీల్ఖానలో నిజామాయుర్వేద స్మారకమందిరమునకు శంకుస్థాపన చేయబడెను ... అభివృద్ధికొందుచున్న మార్గమును ... ఆయుర్వేదమునకు ... పండితుల ... సమర్పించిరి-

... ...

ఖుర్షీదుమల్కు కుమారుడు ఫఖర్ జంగ్ ఇద్దరున్నా పూర్వమెచచ్చిపోయినారు ఇప్పుడు ఫఖర్ జంగ్ గారిభార్య చచ్చిపోయినది ఆమెచావునుగురించి హి-హై-న- నిజాంగారొక స్థానిక ఉర్దూపత్రికలో ఇట్లువ్రాసినారు.

మొన్న శుక్రవారం మెంఏండ్లక ఎక్కువ దీర్ఘరోగానంతరం ఆమె చచ్చిపోయింది- ఆమెను మేమెరుగుదుము- ఆమెబంధువర్గములో దాతృత్వము కలిగియుండింది. ఆమెకుమారుడు- ఆమెభర్త నవాబ్ ఫఖర్ జంగ్ బహద్దరు విద్యావంతుడు మేము కోరదగిన ... ఆమెయింటికివెళ్లి వారిని ఓదార్చితిమి ... ఇద్దరు చిన్న కుమారులును ఉన్నారు.

... ...

ఈమూడుపుస్తకాలు హైదరాబాదులో రాకుండానిషేధించినారు "భారత్ మేయుసలమాన్" (హిందూస్థానంలోముసల్మానులప్రభుత్వము) "ముసల్మానుభారతీయ్యోకేసాంస్కృతికయోగ్యతా" "ఔరంగజేబు..." యీమూడున్నూ హిందూముసల్మానులలో ద్వేషాలు కల్పించునవి హి-హై-న- ప్రభుత్వ గారిఆజ్ఞచేనిషేధింపబడినవి.

... ...

హైదరాబాదుహిందూ ప్రజామండలి కార్యదర్శిగారగు పై-డీ- జోషీగార్ని శంకరరావుబూర్గులగారియింటినుండి వచ్చుచుండగా ౧౫ తేదీన పోలీసువారుపట్టుకొనిపోయిరి- అతడుగతసంవత్సరము శివాజీజయంతిసందర్భములో ఒక ఘోరమైనయుపన్యాసమిచ్చియుండెను- అందుపై అతన్ని విచారించి ఒకటిన్నరసంవత్సరశిక్ష విధించియుండిరి- దానిపైఅపీలు చేయగా అది అంగీకరింపబడలేదు మెయిలున్న శిక్షకాలము పూర్తిచేయుటకు అతన్నిపట్టుకొనిపోయినారు ఆతనిపైయింకారెండుకేసులు నడిపింపబడుచున్నవి.

ఏ. ఆర్. పి. బులెటిన్ నం. 3

శత్రువిమానదాడిచేస్తేమీఇల్లేచాలామంచిఆశ్రయము

మీయింటియందే మీరుఎక్కువ సురక్షితముగా ఉండగలరు

పైమాటలజ్ఞాపకముంచుకొనుటకు మీఇంటిలోనందరికీప్రతివానికీ ఆయందరికీకూడా ఈక్రిందివిషయములనుబాగుగా బోధించండి. విమానదాడిజరుగుచున్నప్పుడు ఈక్రిందివిధముగా ఆశ్రయముపొందాలి:-

౧-మీఇంటిక్రిందిఅంతస్తులోనిఅన్నిటికంటె లోపలిగదినిఎన్నుకొండి. మీయింటియందలిప్రతిగదియొక్క ఏదోఒకగోడవీధివైపుకో ఏదైనఖాళీస్థలమువైపుకో ఉండినట్లయితే ప్రక్కనున్న బిల్డింగును అంటియున్నట్టిగానిలేక కాంపౌండుగోడకు అంటియున్నట్టిగానిగదిని ఎన్నుకోండి. ఆగదియొక్క గోడ ఒకసందువైపుకుంటే సందుకుఅటువైపు ఉన్న ఇల్లుగానిగోడగాని మీకుఇంకాఎక్కువ సంరక్షణనిచ్చును. గది ఎంతచిన్నదైఉంటేఅంతమంచిది.

౨-తలుపులకిటికీలున్న గదిని ఎన్నుకోండి- తలుపులకుకిటికీలకుగల గాజుపలకలను తీసివేసివాటిబదులు పట్టెపలకలుపెట్టించండి-మీరట్లుచేయలేకపోతే అట్టగాని దళసరి కాగితముగాని, సుద్దగానిజాలీగాని గాజులకు లోపలిభాగముపైఅంటించండి. ఎగిరివచ్చు గాజుపెంకులనుండిఇవి మిమ్ములను కాపాడును. లేకపోతేవీటివల్ల బలమైనగాయములు తగులును-

3-మీఇంటిబాటపై ఇసుకసంచులువేయించండి లేకపోతే ... ఉండునట్లుఇసుకవేయించండి దానిబరువువలన ... చూచుకోవాలి ... బాంబులుపడినప్పుడుఅవిపగలవు. ఒకసారిపగిలినా అంతనష్టముకాదు- ఇంటికప్పుమీద పెంకులుకొట్టుకొనిపోతే ... బాంబుదెబ్బతగిలినా ... ఇంకదానికిందికి రాపాడుకోవలెను జ్ఞాపకముంచుకోవాలి

౪-ఇంటికప్పుమన్నదూలాలను వాసాలనుఇంకా ఇతరముగ బలపరచు నిప్పంటుకోకుండా ఫైర్‌ప్రూఫుపెయింటుగాని సున్నముగాని పూయవలెను. ఒకపెద్దపాత్రలో ఒకరెండు ... ఒకకుండలో నీరు 3 పావుసేర్లచెన్నీళ్లకలపాలి-నిప్పంటుకొనేటటువంటి ... కర్రలు, ... మొదలైనవస్తువులన్నిటినీ పై అంతస్తునుండితీసివేయాలి-సాధ్యమైనంతవరకువాటిని ఇంటికిందిభాగాలలోనే ... దూరంగాఉన్న ఒకగదిలో వాటినిఉంచాలి.

౫-మీఆశ్రయపుగది చిన్నదైఉంటే మీరు ... అందులో క్రిక్కిరిసి ఉండవలసివస్తుంది- అందులోనుంచి ... సాధ్యమైనంతవరకు మంచముక్రింద గాని మేజాబల్లక్రింద గాని, దూరిపోవాలి, ఇదిశిలపులన్నా, కిటికీలకుదూరముగా ఉండాలి-మీతల ... కొంతపైకి ఎత్తి ఉంచుకోవాలి-మీగదిపెద్దదైఉంటే దానిఒకమూల కుదిర్చియుండి, మూలయొక్క గోడలు దానిపై కప్పుగా ఉంటుంది-గోడలనుదేహముతో తాకకండి, మీఇంట్లో ఏదైనా కమానుఉన్నట్లయితే దానిక్రింద ఆశ్రయంతీసుకోండి కమానులుగల గదిపై కప్పుకప్పకపోయినంతమట్టుకు చాలాబలముగా ఉంటుంది. ... గాని ... కిటికీలనుండి దూరముగా ఉండండి-

౬-మీఇల్లుఏదైనా పెద్దవైనా, ... మీఇంటిగదికి కిటికీలు ... ఉండినా ... అలాంటిఇల్లుఒకసారిపడిపోయినా దెబ్బతగలదు ... ఇంటిఅందులో ఉండవలెను ... బాంబుపేలుడువలన ... ఉండాలి- ఇంకా ... గోడలకు దగ్గరగా ... ఉండాలి ... దానిపైఒకపెట్టెగాని మంచముగాని మేజాబల్లగాని తప్పకుండా ఉండాలి. దానివల్లమీరుమరిసురక్షితముగా ఉంటారు ... గుండెచుట్టుఒకపిల్లగోడకట్టుకుంటే ... లోపలికి రాకుండా అదికాపాడుతుంది. ... చేయవచ్చును-

౭పక్కాఇండ్లలో ఉన్నవారుకూడా ఈక్రిందివిధముగా చెయ్యాలి:-

మీఇల్లుగట్టిదైతే అందులోనే మీరుసురక్షితముగా ఉంటారు. కాని మీఇల్లు చాలాపాతదైఉండి గోడలు బలహీనముగా ఉండిఉంటే మీకాంపౌండులోనే ఒక గుంతనుగానిలేకపోతే భూమిపైననే ఒకఇటుకలతోకట్టినఆశ్రయముగాని తయారుచేసుకోండి. ఆశ్రయముగోడలుబాగా మందంగా ఉండాలి పెద్దగాపగిలే బాంబుపేలుడు ... ఉండాలి- ఇట్లుచేయుటసాధ్యముకానిచో ... ఆశ్రయము ... చేసుకోండి. మీగదికప్పుకు ... బలంకలిగించండి- ... ఒకఇంజనీరునుగాని మేస్త్రీనిగాని సలహా అడిగి ... చేయించండి. ... గోడలనుకూడా బలపరచవచ్చును-

మీగోడ ... అంగుళాలమందం కలిగిఉండాలి- అప్పుడేఅవి బాంబుపేలుడు ... తట్టుకొనగలవు. మీగోడలుఅట్లులేకపోతే ... ఇసుకసంచులతో ... ఎలాంటి ... పనికివచ్చును- మీకుఇసుకదొరికితే ... ఉపయోగించండి. మీకు ఇసుక ... మట్టిగాని ... అంగుళాల మందంకలిగిఉన్నట్లు ... దర్వాజాలలోగాని, కిటికీల మధ్యగాని, ... ఇసుకసంచులు ... కిటికీలు తలుపులకూడా ఆదేవిధంగాచేయాలి- కిటికీలకు కాపాడుటకు మంచిపద్ధతిఏమనగా కిటికీలబయట ... అంగుళాల మందముగల ఒకఇటుకగోడకట్టుకోవాలి ... ఒకొక్క అడుగు అటూఇటూవ్యాపించియుండేటట్లుగోడకట్టాలి- ... ఒకఅడుగుఎత్తుండాలి-తలుపులనుకూడా ఇదేవిధంగా భద్రపరచవచ్చును- ... ఉపయోగించే తలుపైతేతలుపుల ... అడుగులదూరంలో ... ఎత్తుకలుపువెడల్పుకంటె తలుపుకురెండువైపులా ఒకొక్కఅడుగు వెడల్పుకలిగినగోడకట్టాలి.

ఇంటిబయట తవ్వేగుంత ఎత్తుగానున్న బిల్డింగుకుగాని ఇంటికిగాని సాధ్యమైనంతదూరంగా ఉండాలి- బిల్డింగుఎత్తుఎంతఉంటే అందులో ... కంటె తక్కువలోగుంతతవ్వగూడదు- సాధ్యమైతే ... క్రింద ఉండవలసియుండును- గుంతపై ఒకరేకుగాని, మంచముగాని, మేజాబల్లగాని ... గాని, ఇసుకసంచులతోగాని కప్పండి- దానిపైనా ... మట్టిఇసుకసంచులువేస్తేమీరు మరిసురక్షితముగా ఉంటారు-

మీదైతేగుంత ... ఉంటే తక్కువగాని ... ఎక్కువగాని ... గుంత ... రెండువైపులా ... అవసరము- మీఇంటిలో అందరూ ఉండడానికి ... సరిపోయినంతపెద్దగుంతను మీరు తవ్వకోలేకపోతే ఇట్లా ... సురక్షితమైనఆశ్రయాన్ని ... చేసుకోండి-మీ ఇంటిలోతిరుగుతున్నా ఇంటిపైటపరిమితమైనా దానిప్రక్కనున్న మీకేవరితో తాకకండి-

... ఇల్లువదిలినచో బయటకు వెళ్లగలరండి. ఎందుకంటే ఒకసారి దెబ్బతిన్న ఇల్లుమరొకసారిదెబ్బతినదు- అందుకొరకుమీరు బయటకువెళ్లితేమరింత అపాయముకలుగుతుంది-

కొన్ని చారిత్రిక విశేషములు

మహారాజుగారి ఆహ్వానము త్యాగరాజుగారి నిరాకరణము

త్యాగరాజు [illegible] ... మహారాజా స్వాతితిరునాళ్ గారు ... త్యాగరాజు గారిని ... ఆహ్వానము ... త్యాగరాజుగారు ... [illegible] "రాముని యందు అచంచలవిశ్వాసము ..." ... మహారాజా గారి ... [illegible]

—హిందూ

...

నిజాముద్దీన్ గారి జోస్యము

[illegible] ... నిజాముద్దీన్ ... చక్రవర్తి ... [illegible]

—హిందూ

...

గోలకొండ గ్రంథాలయము

బసవ వచనామృతము

ఇది కన్నడభాషలో బసవేశ్వరవిరచితమై యున్నట్లు తెలియుచున్నది. [illegible] తెలుగులోనికి అనువదించినారు. అనువాదకులు [illegible] బసవేశ్వరునిచే చెప్పబడియున్నవనియు [illegible] ... గ్రంథకర్త ... లోకజ్ఞానము, జీవకారుణ్యము, అహింస ... బసవేశ్వరుని [illegible] తెలియుచున్నది.

ఈ గ్రంథము [illegible] "హైదరాబాదు-దక్కను"

కృష్ణాబాయి

[illegible] ... శ్రీ స్వామి రామదాసు గారు ... ఆంగ్లమున రచించిరి- దానికి ఆంధ్రానువాదముగా ఈ గ్రంథము హైదరాబాదు నివాసులగు పి [illegible] రెడ్డిగారు రచించిరి- ... శ్రీ రామదాసుగారి శిష్యురాలు ... కృష్ణాబాయిగారు ... [illegible]

ఈ [illegible] గాంధి మహాత్ముడు [illegible]

శ్రీవిల్లిపత్తూరులో నదిర్షాగారు

కర్ణాటకనవాబులగు [illegible] నదిర్షా గారు శ్రీవిల్లిపుత్తూరుకు [illegible]

—హిందూ

...

అసాధారణ శ్రవణశక్తి

[illegible]

అరబ్బీపదార్థ వివాదములో హత్య

[illegible] ... ఒక అరబ్బీ పదము [illegible] ... వివాదము [illegible]

ఈయమ్మ [illegible] ... కార్యరంగము [illegible]

ఇట్టి [illegible] ... జీవితచరిత్రము ... ఆంధ్రమున [illegible] ... రెడ్డిగారు ప్రశంసనీయులు- గ్రంథము [illegible] ... (కృష్ణాబాయి, తెలుగు) అని [illegible] ... రాయసగరము [illegible] S. I. Ry. [illegible]

"నిర్మాణకార్యక్రమము కొన్నిసూచనలు"

డా- రాజేంద్రప్రసాదుగారు ఇంగ్లీషున వ్రాసినదానికిది ఆంధ్రానువాదము: [illegible]

[illegible]

ఇట్టి [illegible]

[illegible]

ద్వారమింకను తెరచియే యున్నది

భారత దేశ ప్రతిష్టంభనమునుగూర్చి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు

బ్రిటిషు పార్లమెంటు [illegible] ... "భారతదేశములో [illegible] ... తెలిసికొనుటకు మాకు పాటుపడును."

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు [illegible]

పంజాబు మెయిలు దోపిడి గాండ్రతో సైనికుల పోరాటము

సింధురాష్ట్రమందు రైళ్లనడచుకాలములలో మార్పులు

[illegible]

విచారణ

[illegible]

రక్షణ ఏర్పాటులు

[illegible]

హాకీరుజట్టు వారికిని సైనిక దళమునకు పోరాటము

[illegible]

గాంధీ ఆజాదుగార్ల సానుభూతి

[illegible]

ఆజాదుగారి ఆదుర్దా

[illegible]

సింధు ప్రభుత్వమువారి సానుభూతి

[illegible]

[illegible] వివరాలు
[illegible] చందా ౬ [illegible] రూపాయిలు
[illegible] ,, ౩ ౧౦-౦ ,,
విదేశీయులకు సంవత్సర చందా [illegible]
విడిప్రతిక ౦ ౧-౨
పాతప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 6 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 25—5—1942

నవమాంధ్ర మహాసభ

ఓరంగల్ సమీపమునందున్న [illegible] గ్రామములో నవమాంధ్రమహాసభ [illegible] ప్రారంభ [illegible]

[illegible]

మహాసభాధ్యక్షులు శ్రీ [illegible] ప్రారంభ [illegible]

[illegible]

ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము

[illegible]

[illegible]

అంధ్రపితామహులనబడు శ్రీ [illegible]

[illegible]

ప్రస్తుతపరిస్థితులలో మనరాష్ట్రములోని [illegible]

[illegible]

యుండవలెను.'

[illegible] ప్రజల [illegible]

[illegible]

ప్రజలచిత్తవృత్తి [illegible]

[illegible]

ఇదివరకు [illegible]

[illegible]

మనదేశములో [illegible]

[illegible]

[illegible] గ్రామములు [illegible] గ్రామములు [illegible] పరిశ్రమలయందు శ్రద్ధ అవసరము,

శ్రీబిరారు యువరాణి నగరసంరక్షణ మహిళాదళము

బులెటిన్ నం. 6

కార్యనిమగ్నలగుస్త్రీలు.. మీ కొఱకు ముఖ్యమగు వాయుదాడి రక్షణకార్య మొకటికలదు. అదిమీరు చేయగజాలునది,

ఆహారవస్తువుల సరఫరాచేయు బండ్ల పనియందు చేరుడు. మీరు పూర్తికాలము పనిచేయవలసియుండదు. ప్రతి స్వచ్ఛంద సేవికకును అనుకూలముగ నుండునట్లు కాలము నిర్ణీతమైనది. ప్రతి డిపోయును బాధ్యతగల స్త్రీలచేతులలో ఉన్నది.

వర్దాలేని పల్వురు ఊరకపు పనిచేయువారు కావలెను. శక్తి లేనివారికి బండ్లు సరఫరాచేయబడును. వంటపని తెలిసియుండుట మంచిది. కాని అది విధాయకముకాదు

ఈక్రిందివారి దగ్గరనుండి వివరములు తెప్పించుకొనుడు.—

మిస్. కె. ఇ. లిన్నెల్,
Co/o సెక్రెటరీ,
విమెన్స్ కోర్,
హైదరాబాదు.

శ్రీబిరారుయువరాణి నగరసంరక్షణ మహిళాదళము.

బులెటిన్ నం. 8

ప్రథమచికిత్స (ఫస్టుఏడు) తెలిసిన ౨౦ మంది స్త్రీలు వెంటనే కావలెను. వారు పర్దాస్త్రీలు కాకూడదు. ప్రతిదినము ఉదయం ౮ మొదలు ౧౨ వరకు పనిచేయవలసి యుండు. నెలకు ఓ. ఎస్. రు ౨౫/- చొప్పున కారవ వేతన మివ్వబడును వీరు ఫస్టుఏడు పోస్టులలో ఇద్దరేసి చొప్పున పనిచేయుదురు.

తమతమ ఇండ్లకు దగ్గరగా పనిచేయుటకు ఇంకను పల్వురు స్త్రీలు కావలెను. "నిరపాయసూచన" ఇవ్వబడగానే వీరు ఫస్టుఏడ్ పోస్టులో హాజరుకావలెను. తమ తమ బండ్లలో రావలెను. అవసరమున్నచో బండ్లనిత్తురు.

ప్రథమ చికిత్సకు రాండ్రు గత ఒకసంవత్సరములోగా పరీక్ష ప్యాసైయుండి యుండవలెను

మిస్. లిన్నెల్, మహాబూబియాన్కూలు (౨౫౭౭) కు గాని లేక
సెక్రెటరీ·విమెన్స్‌కోర్· ఏ.ఆర్·పి ఆఫీసు·
హైదరాబాదుకుగాని వ్రాయుడు.

Selected and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L